క్లుప్తంగా

ప్రభుత్వ డిగ్రీ కళాశాలను తరలించొద్దు

చొప్పదండి: చొప్పదండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరలింపును తక్షణం నిలిపివేయాలని బ్రాహ్మణ అర్చక పురోహితుల సంఘం మండలశాఖ అధ్యక్షుడు సింహాచలం ప్రభాకరాచార్యులు డిమాండ్ చేశారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. విద్యార్థుల పోరాటాలతో సాధించిన డిగ్రీ కళాశాల ఎందరో విద్యార్థులకు విద్య అందించిందని, నిర్వహణ లేకపోవడంతో కొన్నేళ్లుగా క్లాసులు నిర్వహించడం లేదన్నారు. కరీంనగర్‌కు దగ్గరగా ఉందనే నెపంతో డిగ్రీ కళాశాలను కమిషనర్ ఆఫ్ కాలేజ్ ఎడ్యుకేషన్ ద్వారా ఉత్తర్వులు జారీ చేయించి, మరో చోటికి తరలించడం శోచనీయమన్నారు. అన్నిపార్టీల నాయకులు, విద్యార్థి నాయకులు స్పందించి డిగ్రీ కళాశాల తరలింపును అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. వెంట శ్రీనివాస శర్మ, చక్రపాణి, వెంకటసాయి, మురళీమోహనాచార్యులు, రవీందర్ శర్మ, ఫణిశర్మ, క్రిష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

'అసత్య ప్రచార మానుకోవాలి'

సైదాపూర్: కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారం మానుకోవాలని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఎల్కపెల్లి రవీందర్ హెచ్చరించారు. బుధవారం నాయకులతో కలిసి గుండ్లపల్లిలో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులు కాంగ్రెస్ హయాంలో చేసినట్లు మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. గ్రామ పంచాయతీతో పాటు తాగునీటి సమస్య, సీసీ రోడ్లు, పైపులైన్, వాటర్ ట్యాంక్ నిర్మాణం ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ చేయించారని పేర్కొన్నారు. సమావేశంలో ఈదులకంటి సంపత్, గోనెల శ్రీనివాస్, భిక్షపతి, రాజయ్య, కదిరి స్వామి, సమ్మయ్య, సుధాకర్ ఉన్నారు.

డెత్ సర్టిఫికెట్ ఇస్తేనే పేరు తొలగింపు

శంకరపట్నం: ఓటరు జాబితాలో మరణించినవారి పేర్లను తొలగించేందుకు డెత్ సర్టిఫికేట్ ఇస్తేనే తొలగించాలని అధికారులు ఆదేశించారు. ఈమేరకు బుధవారం పంచాయతీ కార్యదర్శుల నుంచి గ్రామాల వారీగా డెత్ సర్టిఫికెట్లు సేకరించి రెవెన్యూ కార్యాలయంలో అందించారు. గతంలో బతికున్నా మరణించినట్టు ఓటరు జాబితాలో పేర్లు తొలగించడంతో ఎన్నికల సమయంలో ఓటర్లు ఆందోళన చేశారు. తప్పులు దొర్లకుండా ఉండేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అధికారులు చర్యలు చేపట్టారు. మరణించిన వ్యక్తుల సంబంధికుల నుంచి డెత్ సర్టిఫికెట్ తీసుకుంటున్నారు. మండలంలోని 24 గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఓటు హక్కు ఉండి మరణించిన వ్యక్తుల డెత్ సర్టిఫికెట్లు సేకరించారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

గంగాధర: మండలంలోని చిన్నఆచంపల్లి గ్రామానికి చెందిన బోగోజి గణేశ్ ఇటీవల విద్యుత్‌షాక్‌తో మృతి చెందాడు. ఆయన కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకుడు, కొండగట్టు దేవాలయం డైరెక్టర్ బండపల్లి యాదగిరి బుధవారం పరామర్శించి రూ.పదివేల ఆర్థికసాయం అందించారు. వెంట సర్పంచు దోర్నాల హన్మంతరెడ్డి, నాయకులు ఆకుల మధుసూదన్, గుడి రాజిరెడ్డి, ఉప్పు లక్ష్మణ్, పర్నె గోపాల్‌రెడ్డి, గుడి భగవాన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.

విజయవంతం చేయండి

చొప్పదండి: జిల్లా పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన శాశ్వత సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని ప్రధాన కార్యదర్శి వల్లాల కృష్ణహరి కోరారు. మండలంలోని ఆర్నకొండలో బుధవారం సభ్యత్వ నమోదు నిర్వహించారు. కార్యక్రమంలో మునీందర్, రాములు, రమేశ్, కృష్ణ, రమణయ్య, భూమయ్య, మల్లేశం, శ్రీధర్, మల్లికార్జున్, సతీశ్, ఆనంద్, భూపతి, రవి పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ

చొప్పదండి: మండలంలోని గుమ్లాపూర్ గ్రామానికి చెందిన ఉదారం శ్రీనివాస్ కూతరు అన్విత జ్ఞాపకార్థం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్ అందించారు. మూడేళ్ల క్రితం తన కూతరు బస్సు కింద పడి మృతిచెందడంతో ఆమె జ్ఞాపకార్థం ఏటా పుస్తకాలు పంపిణీ చేస్తున్నాడు. కార్యక్రమంలో హెచ్ఎం కె. రామస్వామి, ఓం ప్రకాశ్, బీసవేని రాజశేఖర్, ఉదారం కనకచారి, మెండె కొమురయ్య, తదితదరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

వీణవంక: మండల కేంద్రంలో తొలి ఏకాదశిని పురస్కరించుకొని కురుమ కులస్తులు బీరప్ప ఆలయానికి యాటపోతులు, ఒగ్గడోలు చప్పుళ్లతో ఊరేగింపుగా తరలివెళ్లి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో నీల మొండయ్య, నీల ఎల్లయ్య, సదానందం, మత్రి రవి, నీల కుమారస్వామి, కంకల రమేష్, నీల శ్రీనివాస్, యారా రమేష్, నీల అశోక్, శ్రీకాంత్, కిరణ్, నరేష్, రాజేష్ కురుమ కులస్తులు పాల్గొన్నారు.

నియామకం

చొప్పదండి: బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శిగా పెద్దెల్లి అనిల్‌కుమార్‌ను నియమించామని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ బుధవారం ప్రకటించారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో అజయ్‌కుమార్, నరేశ్ రావణ్, తదితరులు పాల్గొన్నారు.

ఇవేం 'చెత్త' పనులు


మొక్కలు, చెత్తపైనే ట్రాక్టర్‌తో మట్టి పోస్తున్న దృశ్యం


రోడ్డు వెడల్పులో భాగంగా సగం వరకూ తొలగించిన పెంకుటిల్లు

- సెంట్రల్ లైటింగ్ పనుల్లో అధికారుల పర్యవేక్షణ లోపం
- సుమారు రూ.33 కోట్లతో పనులు
- అసంతృప్తి వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు

చొప్పదండి: పట్టణంలో రూ.33 కోట్లతో చేపట్టిన సెంట్రల్ లైటింగ్ పనుల్లో అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. నిన్నటి వరకు డ్రైనేజీ నిర్మాణం సమయంలో నిర్దేశించిన కాలం క్యూరింగ్ చేయడం లేదని ఆరోపణలు రాగా ఇప్పుడు మట్టి తరలింపులోనూ విమర్శలు వస్తున్నాయి. రోడ్డు విస్తరణ చేసి డ్రైనేజీ నిర్మిస్తుండగా రోడ్డుకు డ్రైనేజీకి మధ్య పోసే మట్టి పనులు ఇష్టారాజ్యంగా చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. డ్రైనేజీ పక్కన ఉండే చెత్త, ఇతర మొక్కలపైనే మట్టి పోస్తున్నారని, అధికారులు పనులను సందర్శించడం లేదని కనీసం ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పాలకవర్గ సభ్యులు వాపోతున్నారు.

అధికారుల పర్యవేక్షణ ఏది..

- నిబంధనల ప్రకారం రోడ్డు సెంటర్ నుండి ఇరువైపులా 55 అడుగులతో రోడ్డును విస్తరించాల్సిఉండగా యాభై అడుగులకే కుదించారు.
- రోడ్డు సెంటర్ నుంచి యాభై అడుగులు కూడా వదులకుండా ఇళ్లు నిర్మించిన వారి విషయంలో తారతమ్యాలను ప్రదర్శిస్తున్నారు. పెంకుటిళ్లను తొలగించడంలో ఒత్తిడి తెస్తున్న అధికారులు, కాంట్రాక్టర్ భవనాలను తొలగించడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు.
- జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రహరీకి సెట్‌బ్యాక్ స్థలంలో ఉన్న దుకాణాలను తొలగించడంలోనూ మున్సిపల్ అధికారులు, పాలకవర్గ సభ్యులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. సెట్‌బ్యాక్ స్థలంలోని టేలాల తొలగింపులో ప్రదర్శించిన ఉత్సాహం సెట్‌బ్యాక్ స్థలం, పాఠశాల స్థలం ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారిని విస్మరిస్తున్నారు.
- ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో డ్రైనేజీ పనులు మాత్రం అస్తవ్యస్తంగా కొనసాగుస్తున్నాయి.

అక్రమ నిర్మాణాలు తొలగిస్తున్నాం

పట్టణంలో చేపట్టిన సెంట్రల్ లైటింగ్ పనులు వేగవంతమయ్యాయి. రోడ్డుకు ఇరువైపులా 50 అడుగుల వరకు ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్నాం. గతంలో 55 అడుగులకు మార్కింగ్ ఇచ్చిన మాట వాస్తవం. నిబంధనలు అతిక్రమించిన ఎవరినీ ఉపేక్షించం.

– శాంతికుమార్, మున్సిపల్ కమిషనర్

- డ్రైనేజీ పనుల్లో అక్రమాలపై పలువురు పాలకవర్గ సభ్యులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు లేవని వాపోతున్నారు.
- వర్షాకాలం సమీపించినా డ్రైనేజీ పనులు పూర్తి కాకపోవడంతో వర్షాకాలంలో పనుల నాణ్యత ప్రశ్నార్థకమైంది.
- ఇప్పటికే సిమెంటు తక్కువ, డస్టు ఎక్కువగా వేస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేసినా స్పందన లేకుండా పోయింది.

పీవీ నరసింహారావుకు నివాళి


హుజూరాబాద్: కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీవీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

ఇల్లందకుంట: మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు జయంతిని బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకుడు ఇంగిలే రామారావు కేక్ కట్ చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన దార్శనికుడు, బహుభాషాకోవిదుడు , గొప్ప రాజనీతిజ్ఞుడు, జాతి గర్వించదగ్గ నాయకుడని కొనియాడారు.

చిగురుమామిడి: మండలంలోని సుందరగిరి అంబేడ్కర్ చౌరస్తాలో పీవీ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

జమ్మికుంట: పట్టణంలో అంబేడ్కర్ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో పీవీ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం పండ్లు పంపిణీ చేశారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సింగపూర్ గ్రామం కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో పీవీ జయంతి నిర్వహించారు. దేశానికి పీవీ చేసిన సేవలను ప్రిన్సిపాల్ శంకర్ గుర్తు చేసుకున్నారు.

హుజూరాబాద్: పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీవీ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీవీ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.ఇందిరా దేవి, అధ్యాపక బృందం పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలో అలయన్స్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పీవీ జయంతి నిర్వహించారు.

జాతీయ బీసీ కమిషన్‌కు సర్పంచ్ ఫిర్యాదు

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని చెల్పూర్ సర్పంచ్ హుజూరాబాద్‌టౌన్ సీఐ రమేష్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం జాతీయ బీసీ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. తనపై అక్రమంగా కేసులు పెట్టారని, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

పాడి కౌశిక్‌రెడ్డిని బర్తరఫ్ చేయాలి

జమ్మికుంట: హుజూరాబాద్ నియోజకవర్గంలోని ప్రజల సమస్యలు పరిష్కరించకుండా, వ్యక్తులను దుషిస్తూ, దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతూ ఫేక్ వీడియోలతో ఫిర్యాదులు చేస్తూ ఆందోళనలకు గురి చేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిని వెంటనే బర్తరఫ్ చేయాలని పీసీసీ కమిటీ సభ్యుడు, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పత్తి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని స్వగృహంలో మాట్లాడారు. పదవిలో ఉన్నప్పుడు రాజకీయాలకు అతీతంగా పని చేయాలనే విజ్ఞత ఎమ్మెల్సీకి లేదన్నారు. బీఆర్ఎస్ అధినాయకులు ఎమ్మెల్సీపై చర్యలు తీసుకోవాలని లేదంటే నియోజవర్గంలో అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సారంగపాణి, సదానందం, పట్టణ మహిళా అధ్యక్షురాలు రేణుక శివకుమార్‌గౌడ్ , సాహెబ్ హుస్సేన్, సుంకరి రమేష్, ఎగ్గని శ్రీనివాస్, ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు సజ్జు, రామకృష్ణ, ఎండీ సలీం పాల్గొన్నారు.

అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే ఈటల

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని కందుగుల గ్రామానికి చెందిన అన్నారపు అఖిల్‌రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బుధవారం రాత్రి అంత్యక్రియల్లో ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పాల్గొన్నారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే గెలుపు


ర్యాలీ నిర్వహిస్తున్న కవ్వంపల్లి సత్యనారాయణ

గన్నేరువరం: రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే గెలుపని డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్, బీజేపీ నుంచి వంద మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరగా పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చిన వెంటనే రూ. రెండు లక్షల రైతు రుణమాఫీ, రూ.ఐదువందలకే సిలిండర్, రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలిపారు. ప్రజల ఆకాంక్షను పక్కన పెట్టి సీఎం కేసీఆర్ కుటుంబ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో రైతాంగం ప్రమాదంలో పడిందన్నారు. అన్నివర్గాల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, యూత్ నాయకుడు అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు రవీందర్, పరిపూర్ణాచారి, బీసీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లేశం, అనిల్, సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ సంపత్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, నాయకులు మల్లేశం, సునీల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్సవాల ఏర్పాట్లు పరిశీలన


మాట్లాడుతున్న ఏసీపీ వెంకట్‌రెడ్డి

జమ్మికుంట: మండలంలోని బిజిగిరిషరీఫ్ గ్రామంలోని దర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను హుజూరాబాద్ ఏసీపీ వెంకట్ రెడ్డి బుధవారం పరిశీలించారు. దర్గాలో గురువారం బక్రీద్‌తో ప్రారంభమైన ఉత్సవాలు మూడురోజుల పాటు కొనసాగుతాయి. ఉర్సు ఉత్సవాల్లో వేలాది మంది కుల, మతాలకు అతీతంగా భక్తులు దర్గాలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి సమాధులను దర్శించుకోనున్నారు. ఈక్రమంలో ఉత్సవాల నిర్వాహకులతో ఏర్పాట్లపై సమీక్షించారు. సందర్భంగా మాట్లాడుతూ... ఉత్సవాలలో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ సీఐ బార్పటి రమేష్, ఎస్ఐ యూనిస్ అహ్మద్ అలీ, పోలీసులు, దర్గా కమిటీ పాల్గొన్నారు.

ఫెర్టిలైజర్ షాప్ ప్రారంభం


షాపును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

చిగురుమామిడి: మండలంలోని సుందరగిరిలో కృష్ణ ఫెర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ షాపును హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ బుధవారం సాయంత్రం ప్రారంభించారు. మాజీ ఎంపీపీ తాడూరి కిష్టయ్య షాపును ఏర్పాటు చేయగా రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌ను కిష్టయ్య ఘనంగా సన్మానించారు. ఎంపీపీ కొత్త వినీత, జెడ్పీటీసీ గీకురు రవీందర్, సింగిల్‌విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, మార్కెట్ కమిటీ రామోజు రజిత, రైతుబంధు జిల్లా కమిటీ సభ్యుడు సాంబారి కొంరయ్య, సర్పంచులు శ్రీమూర్తి రమేశ్, సన్నీల్ల వెంకటేశం, ఎంపీటీసీ మెడబోయిన తిరుపతి, ఉపసర్పంచ్ జంగ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రామోజు కృష్ణమాచారి, వంతడ్పుల దిలీప్‌కుమార్ పలువురు పాల్గొన్నారు.

'ప్రవీణ్‌రెడ్డిని విమర్శించే అర్హత జీవీఆర్‌కు లేదు'

చిగురుమామిడి: మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డిని విమర్శించే నైతిక అర్హత బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావుకు లేదని డీసీసీ అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్‌కుమార్ నేత అన్నారు. బుధవారం చిగురుమామిడిలో మాట్లాడారు. ప్రవీణ్‌రెడ్డి అన్నట్టు ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ ముమ్మాటికీ స్థానికేతరుడేనని ప్రవీణ్‌రెడ్డి పార్టీ మారాడని చెప్పేముందు మాజీ మంత్రి కెప్టెన్ లక్ష్మీకాంతారావు, ఎమ్మెల్యే సతీష్‌కుమార్ కాంగ్రెస్ పార్టీ ద్వారానే రాజకీయ ప్రవేశం చేసి నాయకులుగా ఎదిగిన వాస్తవం మర్చిపోతే ఎలా అని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి పాలవుతుందన్న భయంతోనే కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్నారని, రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, వ్యంగ్యంగా మాట్లాడటం సరికాదన్నారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమని అన్నారు. వెంట పలువురు నాయకులు, కార్యకర్తలున్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం


పనులు ప్రారంభిస్తున్న అనిత

గంగాధర: మండలంలోని ఇస్లాంపూర్ గ్రామంలో రూ. పది లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులను బుధవారం సర్పంచ్ వడ్లూరి అనిత ప్రారంభించారు. రోడ్డు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో నిధులు మంజూరు చేశారని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ ఆదిమల్లు, ఉపసర్పంచు మహిపాల్‌రెడ్డి, పాలక వర్గం సభ్యులు బారాజు ముత్యంరెడ్డి, అనసూయ, వడ్లూరి మహేందర్, సుగుణ, నిరోష, వంగ శ్రీధర్, దెయ్యాల సుజాత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ


విద్యార్థులతో ఉపాధ్యాయులు

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సింగపూర్ గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఆరు నుంచి పదో తరగతి వరకు చదువుతున్న 65 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేయుటకు గుంటి రాజయ్య రిటైర్డ్ హెడ్‌మాస్టర్ వారి తల్లిదండ్రులు గుంటి గోపయ్య ఎల్లవ్వ ల జ్ఞాపకార్థం విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ రాంప్రసాద్ చేతుల మీదుగా స్టీల్ ప్లేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు ఉన్నారు.

తైక్వాండోలో వీణవంక విద్యార్థులకు మెడల్స్



వీణవంక: తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సతీష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా శ్రీరామ స్కేటింగ్ అకాడమీలో జూన్ 25న స్టేట్ లెవెల్ జూనియర్స్ తైక్వాండో పోటీలు నిర్వహించారు. 45, 43కేజీల విభాగాల్లో వీణవంక ఉన్నత పాఠశాల విద్యార్థులు బబ్బురి అక్షిత(బ్రాంజ్) పాడుపత్రపు చందన (సిల్వర్) మెడల్స్ సాధించగా హెచ్ఎం పులి అశోక్‌రెడ్డి అభినందించారు. తైక్వాండో శిక్షణ కండర వ్యవస్థను బలోపేతం చేస్తుందని, మానసిక స్థితి, రోగనిరోధక శక్తి సంతులనానికి పెంచి ఆరోగ్యాన్ని పెంపొందిస్తుందన్నారు. విద్యార్థులను తీర్చిదిందిన మాస్టర్ బాపు సంపత్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

మినీ బస్సులు నడపాలి

గన్నేరువరం: కరీంనగర్ నుంచి గన్నేరువరం వరకు గుండ్లపల్లి మీదుగా ఆర్టీసీ మినీ బస్సులను నడపాలని వైఎస్సార్‌టీపీ జిల్లా నాయకుడు సంపతి ఉదయ్‌కుమార్ కోరారు. బుధవారం గన్నేరువరంలో మాట్లాడుతూ.. మండలం ఏర్పడి ఆరేళ్లు పూర్తయిన ప్రజలకు కనీసం బస్సు సౌకర్యం కరువైందన్నారు. కళాశాలలు, పాఠశాలలకు వెళ్లడానికి విద్యార్థులు, ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే దైవక్షేత్రం వేములవాడకు సైతం బస్సులు నడపాలని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చొరవ తీసుకుని ఆర్టీసీ అధికారులతో చర్చించాలని కోరారు.

డిజిటల్ విద్యా భోదన ప్రారంభం



శంకరపట్నం: మండలంలోని కన్నాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం డిజిటల్ విద్యాభోదనను జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరమణారెడ్డి, హెచ్ఎం శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్, ఉపాధ్యాయులు ఉన్నారు.

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి


ఓటింగ్‌లో పాల్గొన్న విద్యార్థులు

రామడుగు: విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్‌రెడ్డి సూచించారు. మండలంలోని గోపాల్‌రావుపేట అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెనెక్స్ విద్యార్థులకు ఎన్నికల నియమావళిని పాటిస్తూ హౌస్ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ తీరును పరిశీలించారు. పాఠశాలలో తేజస్, సరస్, ధృవ, లక్ష్య విభాగాల బాలబాలికలకు వేర్వేరుగా ఎన్నికల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గర్షకుర్తిని మండల కేంద్రంగా ప్రకటించాలి


నిరాహార దీక్షలో సుద్దాల దేవయ్య

గంగాధర: మండలంలోని గర్షకుర్తి గ్రామాన్ని వెంటనే మండల కేంద్రంగా ప్రకటించాలని మాజీ మంత్రి సుద్దాల దేవయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గర్షకుర్తిని మండలంగా ప్రకటించాలని మండల సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్ష 60వ రోజుకు చేరుకుంది. బుధవారం దేవయ్య, బీజేపీ నాయకులు దీక్షకు సంఘీభావం తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. రాష్ట్రంలో కొత్త మండలాలను ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం 33 గ్రామ పంచాయితీలున్న గంగాధరలో కొత్త మండలం ఏర్పాటు చేయడానికి జాప్యం చేస్తుందని విమర్శించారు. ఎంపీగా పోటీ చేసిన ప్రస్తుత ముఖ్యమంత్రి కేసీఆర్ మండలం ఏర్పాటు చేస్తానన్న హామీని నిలబెట్టు కోవాలని సూచించారు.

కరపత్రాలు పంపిణీ



రామడుగు: మండలంలోని వెదిర, షానగర్ గ్రామాల్లో బుధవారం బీజేపీ నాయకులు మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా తొమ్మిదేళ్ల నరేంద్ర మోదీ పాలనలో సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహాజన్ సంపర్క్ అభియాన్ కోఆర్డినేటర్ బాల్‌రెడ్డి, నాయకులు నాగుల వెంకటేష్‌గౌడ్, ఎడవెల్లి రాజిరెడ్డి, కట్ల మహేష్, మహేందర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, గంగారాజు, ప్రశాంత్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, రమేష్ పలువురు పాల్గొన్నారు.

వైద్యశిబిరానికి స్పందన



శంకరపట్నం: మండలంలోని కన్నాపూర్ గ్రామంలో బుధవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. కేశవపట్నం హోమియో వైద్యాధికారి సంధ్యారాణి రోగులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. శిబిరంలో 123 మందికి పరీక్షలు చేశారు.

బీమా చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న రాజేశ్వర్‌రావు

జమ్మికుంట: పట్టణంలోని జమ్మికుంట శాఖ ది గాయత్రి కోఆపరేటీవ్ అర్బన్ బ్యాంక్ ఖాతాదారు బాకారపు సమత ప్రమాదంలో మరణించగా భర్త సదానందంకు రూ.లక్ష ప్రమాద బీమా చెక్కును మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు బుధవారం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. ఖాతాదారులకు బీమా సౌకర్యం ఎంతో మేలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మనోహర్‌రావు, బ్రాంచ్ మేనేజర్ మహేందర్, సిబ్బంది పాల్గొన్నారు.